PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 328 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శుక్రవారం 22 నవంబర్ 2024


## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది




## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ






## తెలంగాణ పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతికి ఘన స్వాగతం...

**హైదరాబాద్,21(పీసీడబ్ల్యు న్యూస్):** రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు. నగర మేయర్ శ్రీమతి విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ శ్రీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# మూసీ పునరుజ్జీవం నుంచి
# వెనక్కి తగ్గం

**• ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం • హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం • ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,21(పీసీడబ్ల్యు న్యూస్):** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్ధికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో


వివరాలు 2లో




## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

**• సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి • ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**

**న్యూఢిల్లీ,21(పీసీడబ్ల్యు న్యూస్):** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి


వివరాలు 2లో


# అదానీతో అనుబంధం
# దేశానికే అవమానం

**• అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు • భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు • అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం**

**• రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బెరమెంత? • మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి • తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు? • తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి • అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి • తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు • అందులో మీ భడే భాయ్ వాటా ఎంత ? • మీ అదానీ భాయ్ వాటా ఎంత? • మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు • పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి? • విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. • మహిళలను కోటీశ్వరులను చేస్తాడట • వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు • సీఎం రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు**



**హైదరాబాద్,నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపి


వివరాలు 2లో




## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా..?

**• మోడీని విమర్శిస్తూ...**

**ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్**

**హైదరాబాద్,నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**



**హైదరాబాద్,నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్


వివరాలు 2లో


# ఇది మీ ప్రభుత్వం..

**• కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం • గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన • డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):**

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు.


వివరాలు 2లో




## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

**- అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు**







## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

**• కౌంటర్ దాఖలు చేసిన మంత్రి కొండా సురేఖ**

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.తన అవినీతి ద్వారా దేశ ఆస్తుల న్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## ఇది మీ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే TGPSC% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామ న్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. BRS కుటిల ప్రయత్నా లను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నా మన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ITIలను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

**• హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య**



**హైదరాబాద్,నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబో యే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొ రేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోస మే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోం దని, ఈ మూ సీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావో ద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేప ట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామం టున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

**• అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):** సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్థన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు. బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేపిత వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

**• పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి • లంచాలకు మరిగితే అంతే సంగతులు**

**• ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి • పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్**



**హైదరాబాద్,నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):** పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు.అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమిలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎస్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యల కేసు

**• కౌంటర్ దాఖలుచేసిన మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్,నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):** సినీనటుడు నాగార్జున వేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగా యి. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై నాగార్జున దావా వేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన కౌంట ర్‌ను కొండా సురేఖ తరఫు న్యాయవాది గురుప్రీత్ సింగ్ దాఖలు చేశారు. నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇప్పటికే నాగార్జున, ఆయన కుటుంబ సభ్యుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. వాదనల సందర్భంగా నాగార్జున తరఫు న్యాయవాది అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునపై కొండా సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్నారు. ఆ తర్వాత 'ఎక్స్'లో క్షమాపణ కోరుతూ పోస్ట్ పెట్టారన్నారు. ఎక్స్‌లో మంత్రి కొండా సురేఖ పెట్టిన పోస్టును ఆయన కోర్టు ముందు చదివి వినిపించారు. బాధ్యతా యుతమైన మంత్రి పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అశోక్‌రెడ్డి అన్నారు. కచ్చితంగా కొండా సురేఖ క్రిమినల్ చర్యలకు అర్హురాలు అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల నాగార్జున కుటుంబం మానసికంగా ఎంతో కుంగిపోయిందని చెప్పారు. తాజాగా ఈ పిటిషన్ కి మంత్రి కొండా సురేఖ కౌంటర్ వేసింది. కౌంటర్ ఇస్తూ కొండా మంత్రి సురేఖ నాంపల్లి స్పెషల్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. దీంతో కోర్టు ఆమె లాయర్ గురుమిత్ సింగ్ వాదనలు వినను న్నారు. నాగార్జున, నాగ చైతన్య మాట్లాడి సమంతను కేటీఆర్ దగ్గరికి వెళ్లా లని ఒత్తిడి చేశారు. కేటీఆర్ దగ్గరికి వెళ్ళడానికి సమంత ఒప్పు కోలేదు. కేటీఆర్ దగ్గరకి వెళ్ళకపోతే మా ఇంట్లో ఉంటే ఉండు.. లేకపోతే వెళ్ళిపో అన్నారు. అది భరించలేకనే సమంత విడాకులు తీసుకుంది' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.



# ముస్లిం కబ్రిస్తాన్ పేరు పహాని ధరణిలో నమోదు చేయండి...

● హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆర్డీవో తాసిల్దార్లకు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి



**హుజురాబాద్, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో నివసిస్తున్న ముస్లిం సోదర సోదరీలు ఎవరైనా మరణించిన వారిని ఖనాన సమాధి చేయడానికి స్థలము లేక కొన్ని సంవత్సరాల నుండి అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఖనాన సమాధి చేయడానికి ఒక ఎకరం పది గుంటల ప్రభుత్వ స్థలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించటం జరిగింది దీనిలో ఇప్పటివరకు కొంతమందిని ముస్లిం ఖనన సమాధి చేయటం కూడా జరిగింది కనుక ఆ యొక్క స్థలాన్ని ముస్లిం కబ్రుస్తాన్ గా పహానిలో మరియు ధరణిలో పేరు నమోదు చేయాలని గురువారం రోజు హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ అధికారి ఎస్ రమేష్ బాబు హుజురాబాద్ మండల తాసిల్దార్ కే కనకయ్య లకు హుజురాబాద్ జమే మస్జిద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ మహమ్మద్ ఫయాజ్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ మొహమ్మద్ హర్షత్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మహమ్మద్ తాజుద్దీన్ బాబా మహమ్మద్ అహమతుల్లా ఖాన్ మహమ్మద్ అంజ దౌ జమీల్ అహ్మద్ వీరి ఆధ్వర్యంలో ఆర్డీవో రమేష్ బాబు తాసిల్దార్ కే కనకయ్య లకు జామే మస్జిద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ తరఫున రిప్రెసెంటేషన్ అందించటం జరిగిందని అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా తెలియజేశారు. మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాధిక మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య లకు జామే మస్జిద్ ఈద్గా కబ్రుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ ఒక వినతి పత్రం అందజేయడం జరిగింది ఈద్గావరణములో సెంటర్ లైటింగ్ మరియు కొత్త ఉస్మాన్ సేట్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణములో సెంటర్ లైటింగ్ తో పాటు ఉస్మాన్ సెట్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా మురికి కాలువ కొత్తగా వెంటనే నిర్మాణం చేపట్టాలని చైర్మన్ కమిషనర్లకు రిప్రజెంటేషన్ గతంలో ఇవ్వటం జరిగింది ఇచ్చిన వెంటనే హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం జరిగిన సమావేశంలో మస్జిద్ కమిటీ వారు ఇచ్చిన పనులకు సంబంధించిన దానిని మున్సిపల్ సమావేశంలో పాలకవర్గం సభ్యులు తీర్మానం చేసినందుకు వారికి మస్జిద్ కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు కావున తీర్మానం చేసిన పనులను మునిసిపల్ చైర్మన్ రాధిక తో పాటు మున్సిపల్ సభ్యులు మరియు మున్సిపల్ కమిషనర్ వెంటనే నిధులను మంజూరు చేసి వచ్చే రంజాన్ నెలలోపే ఈ పనులను చేపట్టాలని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సివి రామన్ 54వ వర్ధంతి



**కాప్రా, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 21 11 2024 ఉదయం 11 గంటలకు కమలానచగర్ ఆఫీసులో ప్రఖ్యాత శాస్త్రవేత్త దేశానికి శాస్త్ర విజ్ఞానంలో మొదటి నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ 54వ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సి వి రామన్ గారు భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారని చెప్పారు. ముఖ్యంగా సూర్యకిరణాలపై అనేక పరిశోధనలు చేసి, సూర్య కిరణాలు నీటిలో గాని, ఏదైనా పరావర్తన చెందే ప్రదేశాలలో వివిధ రంగుల్లో విడవడం, దానిపై అనేక పరిశోధనలు చేసి ఒక గొప్ప సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారని చెప్పారు. ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా వచ్చిన సిద్ధాంతాన్ని రామన్ ఎఫెక్ట్ అని విజ్ఞానం శాస్త్రఆయనను గుర్తించిందని చెప్పారు. అంతేకాకుండా మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్తగా నోబుల్ బహుమతి గ్రహీతగా నిలిచారన్నారు. వారు చేసిన కృషి భారతదేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు ఇచ్చిందని అన్నారు. అధ్యక్షత వహించిన గౌడుగు యాదగిరి రావు మాట్లాడుతూ సివి రామన్ గారు ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలిచారని, తనకు మతం కన్నా, సైన్సు ప్రామాణికమని అన్నారని చెప్పారు. శాస్త్రవిజ్ఞానంతో దేశం పురోగమిస్తుందని బోధించారని చెప్పారు. అందుకే మతమౌఢ్యాలకు పోకుండా, మూఢనమ్మకాలు దరిచేరనీయకుండా విజ్ఞానవంతులుగా జీవించాలని చెప్పారు. అనంతరం సభికులందరూ సి వి రామన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. శివరామకృష్ణ,ఉన్ని కృష్ణన్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, శ్రీనివాసులు, శోభ, గౌసియా, బాలు, చంద్రశేఖర్, బసవ పున్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను, ఫీజు రీయంబర్స్మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గత మూడేళ్లుగా బకాయిలు చెల్లించవలసి ఉండగా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వెంటనే విద్యార్థుల కు చెల్లించాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.




# బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



**గంగాధర, నవంబర్ 21( పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవిగంగాధర మండల డిప్యూటీ తాహసిల్దార్ వినయ్ కుమార్‌కి వినతి పత్రం అందజేత.తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ,ఎస్సీ, ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవి డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల డిప్యూటీ తహసీల్దార్ వినయ్ కుమార్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా, వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు ఈ 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. 1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి. 2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి. 3) ప్రజలందరికీ గౌరవ ప్రదమైన ఉపాధిని కల్పించాలి. 4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. 5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి.ఈ ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం, అమలు చేయని పక్షంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నారం బాబు గంగాధర మండల అధ్యక్షుడు నరేష్. రమేష్. రఘు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ఆలస్యమెందుకు ..?

● పది రోజులైన కొనుగోలు ఆలస్యమెందుకు ● మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ● కొనుగోలు వెంటనే ప్రారంభించకుంటే

● బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాడతాం



**నర్సంపేట, నవంబర్ 21,(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఆర్భాటమే తప్ప ఆరాటం లేని ప్రభుత్వం, సన్నవడ్లకు బోనస్ పేరుతో బోగస్ మాటలకు పాల్పడుతున్న ప్రభుత్వం. దాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరి పది రోజులు కావస్తున్న కన్నెత్తి చూడని నిర్వాహకులు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కాలయాపనతో రైతులను నిండా ఉంచుతున్న వైనం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంతవరకు కన్నెత్తి చూడని స్థానిక ఎమ్మెల్యే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వెంటనే ప్రారంభించకుంటే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాడుతాంఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు బిఆర్ఎస్ మండల నాయకత్వం వేములపల్లి ప్రకాష్ రావు మహాలక్ష్మి వెంకట నరసయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లపై ధాన్యం పోసి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న రైతులతో ముఖాముఖి మాట్లాడి వారు పడుతున్న బాధను బిఆర్ఎస్ బృందానికి వివరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రకాష్ రావు వెంకట నరసయ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్భాటం కోసమే తప్ప రైతుల పై ఆరాటం కోసం పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు సన్న వడ్లకు బోనస్ పేరుతో కాలయాపన తప్ప బోనస్ ఇవ్వలేక బోగస్ మాటలతో ముఖ్యమంత్రి ప్రభుత్వం కాలం ఏళ్లదిస్తుందని అన్నారు. కెసిఆర్ సారథ్యంలో గత ప్రభుత్వంలో కొనుగోలు వేగవంతం చేస్తే ఈ ప్రభుత్వంలో ఎందుకు జాప్యం జరుగుతుందని దుయ్యబట్టారు. తాలు, తేమ పేరుతో వరి ధాన్యంలో కటింగ్ చేసి రైతును నిండా ముంచితే సహించేది లేదని హెచ్చరించారు. నియోజవర్గ వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇంతవరకు స్థానిక శాసనసభ్యులు సందర్శించిన పాపనాపోలేదని, కనీసం సమీక్ష సమావేశం సైతం నిర్వహించకుండా రైతులను ముంచేందుకు పరోక్షంగా పాల్పడుతున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్లు పోసి 20 రోజులు కావస్తున్న ఇంతవరకు కొనుగోలు చేపట్టకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం 12 శాతం మ్యాచర్ తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్నాయని వీటిని కొనే నాథుడు ఎవరని రైతులు కళ్ళల్లో ఓత్తులు వేసుకొని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బోనస్ తో కొనుగోళ్లు చేపట్టకుంటే మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు కాస ప్రవీణ్ కుమార్,లావుడ్య రమేష్, వల్లెపు సోమయ్య,భూక్య పద్మావతి–వెంకన్న సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ పార్టీ నాయకులు వేల్పుల లింగయ్య, తొట్ల వెంకన్న, రెడ్డి నాగార్జున రెడ్డి, మురళి, కర్రె కృష్ణారెడ్డి, గుగులోతు బాలు నాయక్, రామ్మూర్తి, పసునూరి వెంకటేశ్వర్లు, ఫైండ్ల యాదగిరి, గొంది నరసయ్య, మక్క వెంకన్న, మోతిలాల్ రైతులు పాల్గొన్నారు.

# శుక్రవారం, శనివారం రోజున వాటర్ సప్లయ్ యందు అంతరాయం


నగర పాలక సంస్థ కరీంనగర్

Date: 20.11.2024

-: పత్రిక ప్రకటన :-

లో లెవెల్ జోన్ పరిధిలో గల భగత్ నగర్ రిజర్వాయర్ 300mm డయా పైప్ లైన్ లీకేజి అయినందున దానికి సంబంధించిన మరమత్తులు చేయడం జరుగుతున్నది. దీని వలన తేదీ 22.11.2024 & 23.11.2024 అనగా శుక్రవారం మరియు శనివారం రోజున వాటర్ సప్లయ్ యందు అంతరాయం కలుగును. కావున భగత్ నగర్ రిజర్వాయర్ పరిధిలోని పలు డివిజన్ లు (13,33,34,35,51,52,53,54) (srinagar colony, Kashmeer gadda, Godam gadda, Raithu Bazar, Bhagathnagar area) లో నివసించు ప్రజలు నీటిని వృధా చేయకుండా నగరపాలక సంస్థ కు సహకరించగలరు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
నగర పాలక సంస్థ, కరీంనగర్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** లో లెవెల్ జోన్ పరిధిలో గల భగత్ నగర్ రిజర్వాయర్ 300ఎంఎం డియా పైప్ లైన్ లికేజి అయినందున దానికి సంభందించిన మరమత్తులు చేయడం జరుగుతునది. దీని వలన ఈ నెల 22,23 అనగా శుక్రవారం మరియు శనివారం రోజున వాటర్ సప్లయ్ యందు అంతరాయం కలుగును. కావున భగత్ నగర్ రిజర్వాయర్ పరిధిలోని పలు డివిజన్ లు (13,33,34, 35,51,52,53,54) (శ్రీనగర్ కాలనీ, కాశ్మీర్ గడ్డ, గోదాం గడ్డ, రైతు బజార్, భగత్ నగర్ ఏరియా) లో నివసించు ప్రజలు నీటిని వృధా చేయకుండా నగరపాలక సంస్థకు సహకరించగలరని నగర పాలకసంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్నారు.

# గుండ్లపల్లిలో పనిచేయని ఎటిఎం

● పట్టింపు లేని బ్యాంకు మేనేజర్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి లో గునుకుల కొండాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ వారి ఏటీఎం గత రెండు నెలలుగా పనిచేయడం లేదని దీనిపై అధికారులు చర్య తీసుకోవడం లేదని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని బిఆర్ఎస్ నాయకుడు నేలపట్ల శంకర్ . ఆరోపించాడు. బ్యాంక్ అధికారులు తక్షణమే స్పందించి ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత బ్యాంకు మేనేజర్ పై ఉన్నదని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేసిన ముదిరాజులు

- గుర్తురు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి వారి ఐక్యతను చాటుకున్నారు



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా :తొర్రూరు మండలం లోని గుర్తుర్ గ్రామంలో ప్రపంచం మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం అధ్యక్షులు కొత్తూరు ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి. అనంతరం జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రసంగిస్తూ కులవృత్తిలో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నామని అన్నారు. ముదిరాజులకు రావలసిన అన్ని హక్కులను సమకూర్చుకునే విధంగా అందరూ ఏకచాటిక నిలబడి పోరాటం చేసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి బోయిని సాంబయ్య. పిట్టల చింటు. గుండ్ల రవి. యాకాంభ్రం. రాజన్న. కుమార్. గంట. దశరథం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్ అందచేత

- నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట, నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఎంఎల్ఏ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలంగాణ మహిళ సహకార సాధికారత సంస్థ వారీ అధ్వర్యంలో నర్సంపేట మండలం మధన్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** జన విజ్ఞాన వేదిక వారి చెకుముకి టాలెంట్ టెస్ట్ అర్బన్ వేములవాడ రూరల్ విజేతలకు జనరల్ నాలెడ్జ్ పుస్తకములను బహుమతులుగా అందజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు మానువాడ శంకర్ వేములవాడ రూరల్ (ఎంఈఓ) కిషన్ సార్ వేములవాడ అర్బన్ (ఎంఈఓ) బన్నాజీ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తిరుపతి జనవిజ్ఞాన వేదిక బాధ్యులు ఆంజనేయులు లక్ష్మీనారాయణ కృష్ణ చైతన్య వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, దుశా శంకర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 29న కరీంనగర్‌లో దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొననున్న కేటీఆర్..



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు...తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుంది.2009 నవంబర్ 29వ తేదీన BRS పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది.దీక్షకు వెళ్లే ముందు:తెలంగాణ వచ్చుడో...కేసీఆర్ సచ్చుడో..అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది.యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సీరోల్, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సీరోల్ మండలంలోని చింతపల్లి గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ చింతపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జెరిపోతుల మహేష్ కంపల్లి సొసైటీ నెంబర్ భూక్యా సైదులుకాంగ్రెస్ పార్టీ నాయకులు అండెం అంజయ్య వేముల రామకృష్ణ ధీరావత్ వీరన్న పామర్తి రామదాసు ఎస్కే జానీ మియా కుర్ర యాకయ్య కాగితేజు భాస్కరాచారి భూక్య దేవేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

### - జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ



**చిట్యాల, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత 5 నెలల నుండి గైనకాలజీ సేవలు నిలిచిపోయాయని దీంతో గర్భిణీ స్త్రీలు హనుమకొండ పరకాల వరంగల్ లాంటి పట్టణాలకు వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని దీంతో ఆర్థికంగా మహిళలు నష్టపోతున్నారని తెలిపారుఒకప్పుడు రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు చేసే హాస్పిటల్ గా పేరుపొందిన చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రి నేడు గైనకాలజిస్ట్ లేక అలాగే పీడియాట్రిక్ డాక్టర్ లేక పూర్తిగా ప్రసూతి సేవలు నిలిచిపోయాయని అన్నారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో 18 మంది డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఐదుగురు డాక్టర్లతోనే సేవలందిస్తున్నారు. చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించాలన్నారు.

## యాదవ కమిటీ ఎన్నిక

**టేకుమట్ల, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలో అమ్మ గార్డెన్ లో యాదవ కులస్తుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశం ముఖ్య ఉద్దేశం ఏమనగా టేకుమట్ల మండలం యాదవ సంఘం అధ్యక్షుని ఎన్నుకోవాలని నిర్ణయించడం జరిగింది ఇట్టి ఎన్నిక నవంబర్ 25 సోమవారం రోజున ఉదయం 10 గంటలకు నూతన మండల అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుంది,కావున ఆరోజున టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల యాదవులు పాల్గొని అధ్యక్షుని ఎన్నుకోవాల్సిందిగా భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధం కొమురయ్య, జిల్లా కార్యదర్శి కుర్రే మల్లయ్య లు కోరారుఇట్టి కార్యక్రమం లో మండలం లోని యాదవ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే!



**సిద్దిపేట, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర సామాజిక న్యాయశాఖా మంత్రి ఆర్పిఐ పార్టీ చీఫ్ రాందాస్ అథ్వాలే మాలల మహాపాదయాత్ర కు సంఘీభావం తెలిపారుసిద్దిపేట శివారులో జరుగుతున్న పాదయాత్రలో రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారుమంత్రిని మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించిన జాతీయ మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ 1000 కి. మీ పాదయాత్ర గురించి వివరించడం జరిగింది.కేంద్ర మంత్రి దృష్టి కి విన్నవించిన అంశాలు:యస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలియస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు(9)మందితో కూడిన న్యాయమూర్తుల బెంచ్ ను ఏర్పాటు కోసం కేంద్రం కోరేలా చర్యలు తీసుకోవాలిఅగస్టు 1, న వెలువడిన యస్సీ వర్గీకరణ తీర్పు ను పునః సమిక్షించేలా సహకరించాలని విజ్ఞప్తి.పై అంశాలపై తగు న్యాయం జరిగేలా చూస్తామని సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఖైరి రమేష్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు, రాష్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, రాష్ట్ర కో. ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర జైభీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ అసాది పురుషోత్తం,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్,రాష్ర కార్యదర్శులు బుట్టి సత్యనారాయణ, ఎలుక దేవయ్య, నాయకులు జక్కుల రాజు, మండల యాదగిరి,బాబు, కిషోర్, ఉదయ్, రాజు,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక దేశవ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేద్దాం

### •రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్లో విస్తృత ప్రచారం





**నర్సంపేట, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతుల పంటల కనీస మద్దతు ధర చట్టంకై, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు వీరగోని శంకరయ్య సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ సుంచు జగదీశ్వర్ పుల్ల రమేష్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి సుధమల్ల భాస్కర్ లు డిమాండ్ చేశారు. రైతు కార్మిక హక్కుల కోసం జరిగే దేశవ్యాప్త ఉద్యమాలలో రాజకీయాలకతీతంగా పాల్గొని పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే కార్మిక కర్షక ప్రజా దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబ బాబూరావు, కార్మిక సంఘాల బాధ్యులు గంగుల దయాకర్ ల నేతృత్వంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించి రైతులను కార్మికులను కలుసుకొని కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టపడ్డ పండించిన పంటకు సరైన ధర లేక ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర పాలకులు అది విస్మరించి మరింత సంక్షోభంలోకి నెట్టే విధంగా రైతులకు ఇచ్చే సబ్సిడీలను రాయితీలను తగ్గిస్తూ మార్కెట్ వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాల రూపకల్పన చేస్తున్నారని, మరోవైపు కార్మికుల శ్రమను దోచుకోవడానికి ఎన్నో పోరాటాలతో సాధించుకున్న చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని,ఈనెల 26న దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు అందులో భాగంగా వరంగల్ జిల్లాలో వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి ఆందోళన చేపట్టామని రైతులు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు మాలోత్ సాగర్ ఓదెల రాజన్న చుక్క మొగిలి ఎమ్ఏ పాష ఐతం నాగేష్ ఊరటి హంసల్ రెడ్డి రాయినేని ఐలయ్య అజయ్ పరిమళ గోవర్ధన్ రాజు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చలించి.. చేయూతనిచ్చిన ప్రిన్సిపాల్

**టేకుమట్ల,నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి గత నెల అక్టోబర్ 27 నుండి రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ బంజారాహిల్స్ హైదరాబాదులో లివర్ సంబంధిత సమస్యకి చికిత్స పొందుతున్న విషయం అందరికీ విదితమే . కాగా నవంబర్ 2 తేదీన లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ పూర్తవగా ,చిన్నారి కోలుకోకపోగా మరింత సమస్య జటిలం కావటంతో మరో రెండు సార్లు ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి తన పిల్లలు సహాయంతో టీచర్ల ద్వారా మొత్తం 71 వేల రూపాయలను పోగు చేయడం జరిగింది. ఈ మొత్తం రూపాయలను హైదరాబాద్ బంజారాహిల్స్ రైన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నేరుగా అందచేయడం జరిగింది. ఈ విషయమై తండ్రి దండ్రే రమేష్ తమ చిన్నారి మహాలక్ష్మి వైద్యం కొరకు ఇప్పటివరకు 30 లక్షల పైగా ఖర్చు అయిందని, రోజుకో సమస్య తీవ్రతరం అవుతుందని విలపిస్తుండగా, మీకు తోడుగా చిన్నారికి అండగా మేమున్నామంటూ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి వారికి భరోసా కల్పించి మనోధైర్యాన్ని, అందించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి, కన్నూరి రమేష్ , కొల్లురీ సదానందం, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు



## అసలైన 59 ఉప కులస్థులకు న్యాయం చేయాలి

### •తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.



**చిట్యాల, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి అద్యక్షతన AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య , తెలుగు దేశం పార్టీ SC సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దూడపాక సాంబయ్య తో కలిసి మాట్లాడుతూ గతంలో కాటిపాపల బాలసంత కులస్థులు BC కులానికి వస్తారని తెలిపారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి ,MRO గారికి వారిపై పిర్యాదు చెయ్యాడం జరిగిందన్నారు .కానీ బెడ్ బుడగ జంగం కులస్థులు SCల కెటగిరికి వస్తారని,రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా బెడ బుడగ జంగం తక్కువ మంది ఉన్నాందున మేమే బెడ బుడగ జంగం కులస్థులమని వారికి వారే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. మండల , జిల్లా సంబంధించిన అధికారులను తప్పుదోవ పట్టించి రెవెన్యూ కార్యాలయాల నుంచి SC కులం పేరుతో సర్టిఫికేట్లు తిసుకున్నారని అన్నారు. SC కులస్థులకు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలతో పాటు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు బి సి కులానికి చెందిన కాటిపాపల బాలసంత కులస్థులు బెడ బుడగ జంగం కులం పేరుతో సర్టిఫికేట్లు తిసుకున్నారని చెప్పారు. SC కులంలో 59 ఉప కులాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యమంత్రివర్యులురేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , స్థానిక MLA గండ్ర సత్యనారాయణ రావు కుల గణ సర్వే లో తప్పుగా అధికారులు నమోదు చేసిన వాటిని తొలగించి అసలైన కులం పేరు ఆన్లైన్ చేయించి అసలైన కులస్థులకు న్యాయం చేయాలని కోరారు.

## ఇరుకుల్ల గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తుంటే అడ్డుకున్న గ్రామస్తులు...

### • ఫిర్యాదులను పెడచెవునా పెడుతున్న రెవెన్యూ అధికారులు





**కరీంనగర్ జిల్లా, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో గుట్ట ప్రాంతంలో ఉన్న మట్టిని ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇరుకుల్ల గ్రామములో నిర్మిస్తున్న ఇటుక బట్టి నిర్మాణానికి తరలిస్తున్నారు.(MRO) పలుమార్లు ఫిర్యాదు చేయగా (Ri)స్థలాన్ని పర్శిలి ంచి మట్టిని తీస్తున్న వక్తులని చట్లేకుండా తీయకూడదు అని అధికారులు మందలించారు. పట్టా భూ మి అయినా ఇతర భూమిఐనా అనుమతులు లేకుండా తీయకూడదు అని అధికారులు హెచ్చరిం చిన కూడా మళ్ళీ తేది 20/11/2024 వ రోజున రాత్రి జేసిబి,లారీలతో మట్టిని తరలించారు. అధికారులు మట్టి తీస్తున్న వారితో చేతులు కలిపి గుట్ట ప్రాంతం లోని మట్టిని కాళీ చేశారు.గుట్ట ప్రాంతం భూమికి హద్దులు నిర్మించాలని అలాగే చెరువులు, కుంటలకి ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశిపాక రాకేష్, కాంగ్రెస్ పార్టీ వినియర్ నాయకులు రమేష్ కోరారు.లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ప్రెస్ మీట్...



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డిది...అభివృద్ధి పర్యటన కాదు... ఇది అబద్ధాల పర్యటనలా ఉంది.. నాడు సోనియాగాంధీ బలిదేవత... ఇప్పుడు సోనియమ్మ తల్లి ఎలా అయింది... సీఎం చెప్పాలి.. గోదావరి నీళ్లు తెచ్చి రాజన్న కాళ్లు కడిగింది కేసీఆర్... మధ్య మానేరు జలాశయాన్ని పూర్తి చేసింది కేసీఆర్.. మీ నిర్వాకంతో ఏండ్లకు ఏండ్లు పనులు పెండింగ్లో నిలిచిపోయాయి... దేవుని మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తాను మాట ఇచ్చావు ... పాపాలను కడుక్కోవడానికి సిఎం దేవాలయాల పర్యటనలు కాళేశ్వరం మీద మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదు మా ప్రభుత్వం హయాంలోనే కాళేశ్వరం నీళ్లు హైదరాబాద్ కు తరలించే ప్రణాళికలు సిద్ధం చేశారు మల్లన్న సాగర్ ఎవరు కట్టారు... కొండమ్మ పోచమ్మ సాగర్ ఎవరు కట్టారు కెసిఆర్ గారి ముందుచూపుతో కట్టిన ప్రాజెక్టులతో ఇవాళ గోదావరి నీళ్లు హైదరాబాదుకు తరలిస్తానని అంటున్నావు... నీవు చేసింది ఏం లేదు మందికి పుట్టిన బిడ్డ మా బిడ్డ అని ముద్దాడడం తప్ప మరొకటి లేదు.. 50వేల ఉద్యోగాలు ఇచ్చానని పచ్చి అబద్ధాలు ఆడాడు నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చారు.. ఇప్పుడు నియామకాలు చేపట్టారు చెప్పాలి.

## డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి స్టేజి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మానకొండూరు ఎమ్మెల్యే శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించి బిటి పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ, నాయకులు బద్దం సంపత్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎండి సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



# దళిత గిరిజన భూములు లాక్కున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీతులు పలకడం సిగ్గుచేటు

**• సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారథి**



**కురవి, నవంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరిట వందలాది ఎకరాల దళిత గిరిజన భూములు లాక్కొని ఈరోజు నీతులు పలుకుతూ పోరాటాల పేరుతో హడావుడి చేయటం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారు.సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం కురవి మండల కేంద్రంలో తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్లు మెడికల్ కాలేజీలు స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాల పేరుతో కేవలం దళిత గిరిజన భూముల బలవంతంగా లాక్కొని వారిని బజారున పడవేసిన చరిత్ర కలిగిన బిఆర్ఎస్ పాలకులు తమ అవినీతి విధ్వంస పాలన కప్పిపుచ్చుకోవడడానికి నేడు తగుదునమ్మా అని వల్లమాలిన ప్రేమ వలకబోస్తూ ఆర్భాటాలు చేయడం ద్వంద నీతికి నిదర్శనమని, ఎన్ని వేషాలు వేసినా తెలంగాణ ప్రజలు వారిని నమ్మరని ఏద్దేవా చేశారు 100 సంవత్సరాల నిండబోతున్న ఏకైక పార్టీ మన సిపిఐ మాత్రమే అని,పార్టీ శత జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని, పార్టీ సభ్యత్వాన్ని గ్రామ గ్రామాన పూర్తిచేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వాన్ని పార్టీ శ్రేణులకు అందించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరావు,సిపిఐ కొరవి, మరిపెడ, దంతాపల్లి, డోర్నకల్ మండల కార్యదర్శులు కరణం రాజన్న, మారగని బాలకృష్ణ,పోలేపాక వెంకన్న, తురక రమేష్, నాయకులు దొంతు రామూర్తి, ఆర్ రవి, నిలుగొండ నాగేశ్వర్ రావు, రేపాకుల పాపయ్య బొల్ల వీరన్న, కొలగాని శ్రీనివాస్, అచ్చమ్మ పాక రజిత ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ కార్యాలయానికి భూమి పూజ



**హసన్పర్తి, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురైనటువంటి అంగడి భూమిని, కలిగిరి బంగ్లా, చేపల కేంద్రాలను ప్రభుత్వం చొరవ తీసుకొని భూకబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి రాజమౌళి అధ్యక్షోపన్యాసము చేస్తూ భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26కు పూర్తి చేసుకుంటుందని, జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, దున్నేవాడికి భూమి దక్కాలని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షల ఎకరాల భూములను, వేలాది గ్రామాల ను విముక్తి చేసిన చరిత్ర సిపిఐ ఘనతని అన్నారు. వామపక్ష ఐక్యత పోరాటాలను ఉధృతం చేస్తూ లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి, నేదునూరి రాజమౌళి, అదిరి శ్రీనివాస్, మోతే లింగారెడ్డి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి, మాలోపు శంకర్ నాయక్, కర్రే లక్ష్మణ్, దోమ రాకేష్, రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మధున జ్యోతి, సాంబరాజు యాదవ్ బుచ్చిరెడ్డి సుధాకర్ వెంకటేశ్వర్లు మాజీ సర్పంక్ రామకృష్ణారెడ్డి నేదునూరి సాంబయ్య షేక్ బాబ్ కొత్తగట్టు శ్యాంసుందర్, ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర సదానందం గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలో ప్రథమ స్థానం పొందిన మొట్లపల్లి విద్యార్థులు...

**మొగుళ్ళపల్లి, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు-2024 టాలెంట్ పరీక్షకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి తెలిపారు. మొగుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో 8వ,9వ, మరియు10వ తరగతులకు నిర్వహించిన మండల స్థాయి చేకుముకి సైన్స్ సంబరాల టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో మొట్లపల్లి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వినయ్, స్టేయిన్స్ దినకరన్,సిద్దు, ఎంపిక అయ్యారని వీరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించడం అభినందనీయమని ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడానికి శాయ శక్తుల కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు,అనంతరం ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కరుణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సింహ స్వామి,సంపత్ కుమార్,వీరయ్య,ఉమారాణి, గ్లోరీ రాణి,కె రవీందర్,ఎన్ రవీందర్,శోభారాణి శకుంతల,కవిత, వసంత ,అనిల్ కుమార్,సందీప్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లగచర్ల బాధితులకు అండగా మేం ఉంటాం

**• బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట, నవంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):**లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అనుమతి నిరాకరించడం ముఖ్యమంత్రి నియంత పాలనకు నిదర్శనం అన్నలకోసం, అల్లుళ్ళకోసం పేద గిరిజన, దళిత రైతుల భూములను తీసుకుంటున్నా ముఖ్యమంత్రి గిరిజన రైతులను నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ విధించి పోలీస్ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులు అన్నలకు, అల్లుల్ల కోసం పేద ,గిరిజన, దళిత బలహీన వర్గాల రైతుల భూములను ,గుంజుకుంటున్నాడు మానుకోట ఉద్యమ స్ఫూర్తిని ప్రజలు ఇంకా మరువలేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ జరిగితే తమ బండారం బయటపడుతుందని భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం 144 సేక్షన్ విధించిని, పోలీస్ లతో సభను అడ్డుకున్నారు ,కాని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంత ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తారు. కొంతమంది పోలీసులు కాంగ్రెస్ పార్టీ జేబులో కార్యకర్తలుగా మారారు. శాంతియుతంగా బిఆర్ఎస్ పార్టి మహ ధర్నా కార్యక్రమాన్ని గిరిజన రైతుల అండగా నిర్వహిస్తామని చెప్పిన పోలీస్ లు, ప్రభుత్వము ,రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుంది, పక్ష పాతంగా నిరహిస్తున్నారు , ఇప్పటి కైన ప్రభుత్వము, పోలీస్ లు తమ తీరును మార్చుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గిరిజనులను ఉపయోగించుకుని నేడు వారి పైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ దొంగ బుద్ధికి నిదర్శనం గిరిజనులకు రైతు భరోసా ఇవ్వలేదు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్ష చూపుతుంది.

# బస్సును ఎదావిధంగా నడపండి

**• కరీంనగర్ డిపో మేనేజర్‌కి కాంగ్రెస్ నాయకులు వినతి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని మైలారం, ఖాసీంపేట,పారువెళ్ల, చొక్కారావుపల్లె గ్రామస్తులు తో కలిసి కాంగ్రెస్ నాయకులు గురువారం కరీంనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. మైలారం గ్రామంలో నైట్ హాల్ట్ ఉండి ఉదయం ఏడు గంటలకు బయలుదేరి ఖాసీంపేట, పారువెళ్ల, గన్నేరువరం మరియు చొక్కారావుపల్లె గ్రామాల మీదుగా పుత్తూరు, వెంకట్రావు పల్లె నుండి కరీంనగర్ వరకు ప్రతిరోజు మళ్లీ సాయంత్రం తిరిగి గన్నేరువరం మీదిగా మైలారం కు చేరుకుంటుంది,ఈ బస్సు గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు విద్యార్థులకు రైతులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. ప్రస్తుతం ఈ బస్సును సమయం మార్పిడి చేశారు. యద విధంగా బస్సును నడపాలని డిపో మేనేజర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్ధం సంపత్ రెడ్డి, అల్వాల కోటి, నర్సయ్య,వరాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి చెకుముకి మేధాపరీక్షలు దిగ్విజయం

- మండల చెక్ ముకి టాలెంట్ టెస్ట్ ఇంచార్జి
- ప్రధాన ఉపాధ్యాయులు అలుగురి కరంచంద్
- యువత మత్తుపానీయాలకు సెల్ ఫోన్స్ కు దూరంగా ఉండాలి
- ముఖ్య అతిధి స్థానిక ఎస్ఐ రఘుపతి



**నర్సంపేట, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక ఖానాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఖానాపురంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఇన్చార్జి హెడ్మాస్టర్ అలుగురి కరంచంద్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ రఘుపతి మాట్లాడుతూ ఒక దేశం పురోగతి చెందాలంటే యువతరం డ్రగ్స్,మత్తు పానీయాలు, సెల్ ఫోన్స్ ఎక్కువగా వాడడం లాంటి చెడు ధోరణులకు,చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా పయనించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ జన విజ్ఞాన వేదిక నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో పార్టిసిపేట్ అవుతూ తమ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. గొప్ప గొప్ప మేధావులతో నడపబడే ఈ జన విజ్ఞాన వేదిక సమాజంలోని మూఢత్వాన్ని,మూఢనమ్మకాలను పారదోలే కార్యక్రమాలను చేపడుతూ ప్రజలన్ని చైతన్యం చేస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పెండం భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థిని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఏ విషయాన్నయినా తార్కిక ధోరణిలో ఆలోచిస్తూ,శోధిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా జనరల్ సెక్రెటరీ గుగులోతు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎందుకు? ఏమిటి?ఎలా? అని ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలన్నారు. మంచి పుస్తకాలతో ఫ్రెండ్షిప్ ఏర్పరచుకొని తమ ప్రతిభ పాటలను మెరుగుపరచుకోవాలన్నారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్లో ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి జెడ్పిహెచ్ఎస్ కొత్తూరు విద్యార్థులు సిరి,సాత్విక్,హాసిని, రెసిడెన్షియల్ స్కూల్ విభాగంలో అశోక్ నగర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు లోకేష్,విష్ణు,వినయ్ కుమార్, ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అక్షయ,వరుణ్ సందేశ్,స్రవంతి ప్రథమం వచ్చిన టీంలను జిల్లా స్థాయికి ఎంపిక జరిగింది.జిల్లా స్థాయిలో నవంబర్ 28 తారీకు శివాని పబ్లిక్ స్కూల్ మహేశ్వరంలో జరుగుతుందన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన SI సి ఏచ్. రఘుపతి బహుమతులు, సర్టిఫికెట్స్ ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమలక్ష్మి, కళ్యాణ్, రామ్మోహన్, సాయిలు, రవికుమార్,రఫీ, రహమునిస, జే రాజు, బాలాజీ, రాజశేఖర్,రవీందర్,గైడ్ టీచర్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం



**రామడుగు,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో గురువారం రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు అంతా కలిసి సంఘ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం నుండి సంఘానికి వచ్చే ఫలాలను సక్రమంగా ఉపయోగించుకుని అభివృద్ధి పథాన నడవాలని సూచించారు.ముదిరాజ్ సంఘం సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు సామంతులు తిరుపతి, మామిడి సుదర్శన్, పెసరి రాజమౌళి, పెద్ద మనుషులు ఉత్తేం రాయమల్లు, మామిడి కుమార్, సామంతుల తిరుపతి, సామంతుల కార్తీక్, బాసవేణి శ్రవణ్, నీలం లక్ష్మణ్, బాసవేని మధు, చిటాల రమేష్, ఆమ రాయనర్సు, రాగం రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్‌లో మరో అద్భుతం



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హంటర్ రోడ్ లోని మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక శస్త్ర చికిత్స పొందిన భూపాల్ పెల్లికి చెందిన కలీం కాశి ఖాన్‌వీడియో సహాయక తోరాసిక్ సర్జరీ వి ఏ ఎస్ టి వి ఎస్ టి ఎస్ అనేది చాతి ప్రత్యక్షంగా ఊపిరితిత్తులు మరియు ఫ్లూరా చాతి కుహరాన్ని కప్పి ఉంచే పొర ను, ప్రభావితం చేసే వివిధ పరిస్థితులను నిర్ధారించడానికి, మరియు చికిత్స చేయడానికి ఉపయోగించే అతి తక్కువ ఇన్వాసివ్ సర్జికల్ టెక్నిక్, వి ఏ ఎస్ టి అనేది ఛాతిలో చిన్న కోతలు చేయడం మరియు పెద్ద కోతలు, లేదా పక్క టెముకల వ్యాప్తి అవసరం లేకుండా శాస్త్ర చికిత్స విధానాలను నిర్వహించడానికి ప్రత్యేకమైన కెమెరా, మరియు పరికరాలను ఉపయోగించడం ఈ విధానం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వీటిలో నొప్పి తగ్గడం, తక్కువ ఆసుపత్రిలో ఉండడం, మరియు వేగంగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని డాక్టర్ అల్లాడి సృజన్ కార్డియో తోరాసి వాసి క్లర్ సర్జన్ మరియు డాక్టర్ పూర్ణచందర్ ఇంటర్నేషనల్ పల్మా నాలజిస్ట్ మరియు సెంటర్ హెడ్ నమ్రత మార్కెటింగ్ ఏజీఎం అని హర్షద్ గారు సమగ్ర గైడ్ వి ఏ టి ఎస్ ప్రక్రియ యొక్క లోతైన అన్వేషణను అందిస్తుంది. అని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ. కృష్ణ



**చిట్యాల, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామ వాస్తవ్యులు గుట్ల పుష్పలిల - మొగిలి గార్ల కుమారుడు గుట్లా వెంకటేశ్ - అనుష గార్ల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ . వారి వెంట నక్క భాస్కర్ , కంచర్ల రాములు ,పాలడుగుల రఘు, బొజ్జం వేణు ఎల్లబోయిన శివకుమార్, యాదన్న మహేష్, కొప్పుల రవీందర్, పెండేల నవీన్, పెండేలా వెంకటేష్, పాల్గొన్నారు.

# వరకట్న హత్యలను, వేధింపులను అరికట్టాలి..

● పోగుల లత హత్యపై సమగ్ర విచారణ చేపట్టండి ● దోషులకు శిక్ష పడేలా చేసి చిన్నారి బాబుకు న్యాయం చేయండి ● నిర్మల్ జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసిన పోగుల లత కుటుంబీకులు, ప్రజా సంఘాలు..





**జగిత్యాల జిల్లా/సారంగాపూర్, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ సమాజంలో జరుగుతున్న వరకట్న హత్యలను, వేధింపులను అరికట్టాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలకు లత కుటుంబీకులు, మహిళా, ప్రజా, హక్కుల సంఘాల నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లికి చెందిన పోగుల (సంద) లత నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజిపేట లో ఈనెల 8న హత్య జరిగిన సంగతి తెలిసిందే.. ఈ హత్యపై సమగ్ర విచారణ చేపట్టి, దోషులకు చట్టపరంగా శిక్ష పడేలా చేసి – లత కొడుకు అయిన 18 నెలల చిన్నారి బాబు కు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తో పాటు డిఎస్పీ ఎ.గంగారెడ్డి లకు వేర్వేరుగా ప్రత్యేక వినతి పత్రాలు అందజేశారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట లో ఈ నెల 8న జరిగిన అదనపు వరకట్న వేధింపుల హత్యలో మరణించిన పోగుల లత కేసు పట్ల పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి చట్ట పరంగా సరైన న్యాయం చేయాలని వారు జిల్లా ఎస్పీని కోరారు. పోగుల లత వివాహం జరిగిన నుండి హత్య జరిగిన రోజు వరకు చోటు చేసుకున్న సంఘటనలు, అదనపు వరకట్న వేధింపులు, లత హత్య పై గల అనుమానాలను, ఇతరత్రా విషయాలను ఆ వినతి పత్రాల ద్వారా జిల్లా ఎస్పీ కి వివరించారు. ఇలాంటి వరకట్న హత్యలు, వేధింపులు, బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా చూడాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఎస్పీ డా.జానకి షర్మిల ను కోరారు. లత హత్యనే ఈ రాష్ట్రంలో చివరి హత్య కావాలని, ఇక ముందు ఇలాంటివి రాష్ట్ర వ్యాప్తంగా మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ నేను కూడా సాటి మహిళనే.... అని, ఇలాంటి దుర్మార్గపు చర్యలను తిప్పి కొట్టే బాధ్యత మాపై ఉందని అన్నారని, ఈ కేసు విషయంలో ఈకేసు విషయంలో ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారని అన్నారు. ఒక మహిళ గా ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టి సమాజానికి నా వంతు సేవ చేయాలనే తపనతోనే ఉద్యోగంలో చేరానని జిల్లా ఎస్పీ తెలుపడం మాకు గర్వంగా ఉందని మహిళా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీని కలిసిన వారిలో పోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్ అయిన ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, కో-కన్వీనర్లు గా ఉన్న చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాల్లు కే.శ్రీదేవి, ఒటారికారి శ్రీదేవి, సుశీల, పోగుల మల్లేశ్వరి, జల, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముని మడుగుల మల్లన్న, మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దేవి సత్యం, భారత నాస్తిక సమాజం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ బొమ్మేన రాజ్ కుమార్, ఖానాపూర్ బానాస, ప్రజా సంఘాల నాయకులు బొమ్మేన రాకేష్, రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డా. యం.గజ్జారాం, నిర్మల్ జిల్లా సామాజిక కార్యకర్త బాల్నేని అజయ్, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు పుట్ట రాజన్న, తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు, జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం రాజ మల్లయ్య, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ళ బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, పోగుల తిరుపతి, ఓరగంటి రమేష్, రంగు మల్లేష్, కానగంటీ నర్సయ్య, పోగుల శ్రీను, తంగెళ్ళ చంద్ర మౌళి, వొడ్నాల రాజేశం, వొడ్నాల శంకర్, సాతల్ల రమేష్, కాసారపు గణేష్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చిట్యాల, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన శుద్ధపల్లి పవన్ s/o కమలాకర్ వయసు :24yrs అని అతను లేబర్ కోసమని కాల్వ పెల్లికి వెల్లి వస్తుండగా సబ్‌స్టేషన్ దగ్గరలో ఉన్న మూల మలుపు దగ్గర కుక్క అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేయగా వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న మోరికి ఢీకొట్టగా తలకు బలమైన గాయం అయినదని అటుగా వెళుతున్న వ్యక్తి చూసి అంబులెన్స్ కి కాల్ చేసి చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హన్మకొండలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేస్తుండగా మృతి చెందాడని తన అన్న ఆయన పెద్దపల్లి రాకేష్ సన్నాఫ్ కమలాకర్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ తెలిపారు.

# చెకుముకి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**చిట్యాల, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెకుముకి మండల కన్వీనర్ సూధం సాంబమూర్తి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు చిట్యాల హైస్కూల్లో మండల ఎంఈఓ కోడేపాక రఘుపతి ఎంపీడీవో జయశ్రీ చిట్యాల రెండవ ఎస్సై శాఖన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు మెమొంటలతో పాటు ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. విద్యార్థులు ఈ విజయం సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ. పాఠశాల ఉపాధ్యాయులు, జూకల్ గ్రామస్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే జిల్లాస్థాయిలో కూడా మంచి విజయం సాధించి పాఠశాలకు, జుకల్ గ్రామానికి, పేరు తేవాలని వారు అన్నారు.

# మహిళల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

● దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారం

● మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ డా. కడియం కావ్య







**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ రాష్ట్ర సర్కారు, మహిళల భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్య మిస్తున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్, మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,148 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకుని విధులకు హాజరవుతున్న సందర్భంగా వారికి ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటాయో.. ఆ ప్రాంతం బాగుపడుతుంది అని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వార మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. గురువారం కానిస్టేబుళ్ల పరేడ్ ఎంతో కనుకల విందుగా ఉందని అన్నారు. ఎంపీ గానే కాదు ఒక డాక్టర్ గా మహిళా కానిస్టేబుళ్లు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఫిజికల్ గా మెంటల్ గా ఫిట్ గా ఉండాలని సూచించారు. ఒక మగాడు చదువుకుంటే అతడు మాత్రమే బాగుపడతాడు ఒక మహిళ చదువుకుంటే కుటుంబం బాగుపడుతుంది అనేది అక్షరాల నిజంమన్నారు. విధి నిర్వహణలో చిన్నారులు, వృద్ధులు ముఖ్యంగా మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమను కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

● మత్స్య సహకార సంఘ చైర్మన్ బోనాల భగత్ కుమార్





**సంగెం, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ మత్స్యకారుల సంక్షేమ దినోత్సవ వేడుకలను సంగెం మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామంలో ముదిరాజ్ ముద్దుబిడ్డలు ఘనంగా జెండాను ఆవిష్కరించారు. ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ప్రభుత్వము కృషి చేయాలని ముదిరాజ కులస్తులు కోరారు. ఈ సందర్భంగా.....మత్స్య సహకార సంఘ చైర్మన్ బోనాల భగత్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మత్స్య కారులకు సహకారం అందించాలన్నారు. గత ప్రభుత్వం అందించిన మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మత్స్యకారులకు సబ్సిడీ లో ద్విచక్ర వాహనాలు అందించాలని కోరారు. ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజల కులవృత్తి అయినా చేపలు పట్టుకునే వారు ప్రమాదవ శాత్తు మృత్యువాత పడితే అందించే పరిహారం పెంచాలని కోరారు. మత్స్యకారులు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకుందామని కుల సంఘ నేతలు పిలుపునిచ్చారు. బోనాల సాంబయ్య, రాము, శంకర్, ఎల్లస్వామి, నర్సయ్య, స్వామి, ఉప్పలస్వామి, యాదగిరి, సారయ్య, శివకోటి, నాగరాజు, మహేందర్, సురేందర్, ప్రవీణ్, ప్రశాంత్, లక్ష్మణ్, మల్లయ్య, బల్సుకూరి కట్టమల్లు, రవి, సదానందం, అశోక్, రాకేష్, బబ్లు అఖిల్, దిలీప్, దీపక్, పవన్, జవాజీ మహేందర్, రాజబోయిన సాంబయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన కుషాయిగూడ ఇండస్ట్రియల్ కమిషనర్ ప్రభాకర్

● పార్కింగ్ సౌకర్యం కల్పిస్తు, పార్టీషన్లు తొలగిస్తామని హామీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 21,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడ టీఎస్ ఐఐసి కాలనీలోని పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనంలో ఆనాధికారికంగా ఏర్పాటు చేసిన పార్టీషన్లకు నోటీసులు జారీ చేస్తామని గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనాన్ని సందర్శించిన కుషాయిగూడా పరిశ్రమికవాడ కమిషనర్ ప్రభాకర్ హామీ ఇచ్చారు, భవనంలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం, బ్యాంకు, ఇతర కంప్యూటర్ శిక్షణ సంస్థ తోపాటు డాక్యుమెంట్ రైటర్ల షట్టర్ల వద్దకు నిత్యం వేలాది ప్రజలకు వచ్చి వెళ్తుంటారని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరు గగన్ కుమార్ ఫిర్యాదు చేసిన విషయం విధితమే. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా పార్టిషన్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ముక్యంగా పార్కింగ్ సౌకర్యం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇండస్ట్రియల్ మున్సిపల్ అధికారులు భవనాన్ని తనిఖీ చేశారు. నోటీసులు జారీ చేసి పార్టిషన్ లను తొలగిస్తామని పార్కింగ్ సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిబంధనల విరుద్ధంగా నిర్మించిన పార్టీషన్లను ఫోటోలు తీసుకొని. భవనానికి సంబంధించి లేఅవుట్ ప్రకారం భవన నిర్మాణ పర్మిషన్లపై ఆరా తీశారు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన షట్టర్లు పార్టిషన్లను తొలగించే ప్రక్రియలో భాగంగా నోటీసులు ఇవ్వడానికి సంబంధిత అధికారులకు సూచన లు చేశారు త్వరలోనే పార్టిషన్ల సమస్యతో పాటు పార్కింగ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని గగన్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సమస్యకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ముదిరాజుల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

**కాల్వ శ్రీరాంపూర్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో జాతీయ మత్స్యశాఖ దినోత్సవ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మత్స్యశాఖ లోగోను ఎమ్మెల్యే విజయరమణ రావు ముదిరాజ్ కులస్తులతో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం మత్స్యశాఖ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు.ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి ముదిరాజులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముదిరాజులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుందన్నారు. గ్రామాల్లో చెరువులు అన్యక్రాంతం అవుతున్నాయని అన్యక్రాంతమైన భూములను గుర్తించి చెరువు సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముదిరాజులకు ఉచిత చేపల పంపిణీ కోసం 500 కోట్లు ఖర్చు పెడతామని చెప్పిందని కానీ ముదిరాజులకు ఉచిత చేపల పిల్లల కోసం 60 కోట్లే ఖర్చు పెట్టి 500 కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే యాసంగికి నాణ్యమైన చేపలను ముదిరాజు సోదరులకు అన్నారు. ముదిరాజులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్వలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, మాజీ ఎంపీటీసీ సుంకం నిర్మల మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తూడి సదయ్య, ఉపాధ్యక్షులు కల్వాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పెండం సతీష్, సభ్యులు తుడి రవి, తుడి వెంకటేష్, తోడి వినోద్, చొప్పరి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు మహిళలు ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ డెటికేషన్ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**● స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందే ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం కు వచ్చిన బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావుని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో, ఈ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని, స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారినా, బీసీ సంఘాలు ఎన్నో నిరసనలు, ధర్నా లు చేసిన ఈ కేంద్ర ప్రభుత్వాలు బీసీ కులగణన పైన స్పందించలేదు. తెలంగాణ రాష్ట్రములో ఎన్నికల ముందు కామారెడ్డి మీటింగ్ లో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈ రాష్టంలో బీసీ కులగణన చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేస్తున్న సందర్భంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని బీసీ కులాలు, అన్ని బీసీ బీసీల సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగణన పూర్తి అయ్యిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి వాటా కేటాయించాలని కోరారు. ఈడబ్ల్యుసి రిజర్వేషన్లను తొలగించాలని, చట్టసభలో బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, బీసీ సంక్షేమ జిల్లా సంఘం నాయకులు కర్నె రవీందర్, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు

**● 1కిలో 232 గ్రామ్స్‌ల గంజాయి స్వాధీనం...**




**రామగుండం,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని ఎస్ఐ రమేష్ నమ్మ దగిన సమాచారం మేరకు ఇద్దరు మగ వ్యక్తులు నిషేధిత గంజా అక్రమంగా కల్గి ఉన్నారని సమాచారం రాగా సిబ్బంది తో కలిసి మధ్యాహ్నం సమయం లో వెళ్లగా కుచిరాజ్ పల్లి గ్రామ శివారు లో గల బాలాజీ రియల్ ఎస్టేట్ ప్లాట్ నందు, గెస్ట్ హౌస్ వద్ద అనుమానాస్పదంగా వద్ద ఉన్న ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదముగా చేతిలో నీలం రంగు కవర్తో తో కనిపించగారు. వాళ్లు పోలీసులు చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకుని వారి వద్ద ఉన్న కవర్ల లలో ఎండిపోయిన మొగ్గలు, పువ్వులు గల గంజాయి లభించింది. వారిని అదుపులోకి తీసుకోని పంచుల సమక్షంలో విచారించగా తన పేరు నక్క ప్రేమస్ s/o.సమ్మయ్య , వయసు. 24 సం,కూలి కుచిరాజ్ పల్లి, అని తెలిపారు. తనకు గత 5 సం" నుండి గంజాయి తాగే అలవాటు ఉందని, నాతో పాటు నా స్నేహితుడు అయిన లక్కెపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అర్శత్ కి కూడా గంజాయి త్రాగు అలవాటు ఉందని, మేము ఇద్దరం పలుమార్లు కలసి గంజాయి కొనుక్కొని వచ్చి కొంత మేము తాగి, మిగిలినది చిన్న చిన్న పాకెట్స్ చేసి, ఒక్కోక్క ప్యాకెట్ ధర Rs.500/- కు అమ్మి డబ్బులు పంచుకునే వాళ్ళము అని, అందద ఇరువైరోజుల క్రిందట మేము ఇరువురము సమీర్ సిరువంచ నివాసి,వద్ద రెండు కిలోల గంజాయిని కొనుక్కొని వచ్చి మా స్నేహితులైన రత్నబన్నీ, కళ్యాణ్, శివ మరియు రమేష్ లకు కొంత గంజాయిని విక్రయించి మిగిలిన గంజాయి మా వద్ద ఉంచుకొని అందులో కొంత మేము తాగుదామని, మల్ల ఎవరికైనా అమ్ముదామని వచ్చామని తెలిపారు. వెంటనే వారిని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిచడం జరిగింది అని సీఐ రాజు ఒక ప్రకటన లో తెలిపారు.నిందితుల వివరాలు 1.నక్క ప్రేమస్, తండ్రి/ సమ్మయ్య , వయసు. 24సం" కుచిరాజ్ పల్లి,2. మొహమ్మద్ అర్శత్ S/o అమ్జద్ పాషా, వయసు. 24సం" లక్కెపూర్ నివాసి,వారి నుండి 1232 గ్రాములు, ( 1కిలో 232 గ్రాములు) విలువ 30,800రూ,03 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

# ఎస్టి కళాశాల విద్యార్థుల వసతి గృహ భవనమును సందర్శించిన ఎమ్మెల్యే

**● గిరిజన బాలుర వసతి గృహాన్ని సందర్శించిన మహిళల ఆర్థిక సాధికారత విహాబ్ సీఈఓ సీత పళచోళ్ళ ● ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలి..... రేవూరి మాట....! ● శాంతి మండల సమైక్య కార్యాలయంలో సీఈఓ సీతకు ఘన స్వాగతం ● నిరుపయోగంగా ఉన్న ఎస్టి కళాశాల విద్యార్థుల వసతి గృహ భవనానికి వసతులు కల్పిస్తాం ● కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారితకు ఎంతో కృషి చేస్తుంది ● మహిళలు ముందుకు వెళితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది ● మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలి. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి. మాట్లాడిన సీఈఓ సీత ● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**












**సంగెం, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర (కళాశాల )వసతి గృహన్ని ఎమ్మెల్యేతో పాటు మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల వారి బృందంతో గురువారం మధ్యాహ్నం సందర్శించారు. వసతి గృహ గదులను కళాశాల రూప్ రేఖలను వారు పరిశీలించారు.సంగెం మండల కేంద్రానికి విచ్చేసిన మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందానికి శాంతి మండల సమైక్య బృందం అధ్యక్షులు సిఏలు సీసీలు మహిళలు ఘన స్వాగతం పలుకి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....మహిళలు ఆర్దికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమేకాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు.ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా ఆర్థిక సాధికారితకు కృషి చేస్తుందని అన్నారు.ఉన్న వనరులను ఉపయోగించుకొని మహిళల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని, అందుకు మహిళల భాగస్వామ్యం ఎంతోఅవసరమని అన్నారు.సంగెం,గీసుకొండ మండలాలకు ఒకటి,ఆత్మకూర్, దామెర మండలాలకు ఒకటి మహిళా ఆర్థిక సాధికారిక సెంటర్ కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ భాబును ఆడిగిన వెంటనే ఆ శాఖా సంబంధించిన సీఈఓ సీతతో పాటు వారి టీం ను పంపి పరిశీలనకు రావడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు కు ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు.మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల మాట్లాడుతూ...మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్రభుత్వ పరంగా మహిళలకు అందిస్తున్న పథకాలను పట్ల మహిళలకు అవగాహన పెంచడంతోపాటు మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విజన్ చాలా బాగుందని పట్టుదలతో పని చేసే మంచి నాయకుడు ఉండడం ఈ ప్రాంత మహిళల అదృష్టం అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గం అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆగపాటి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజు కుమార్, మండల నాయకులు పులి సాంబయ్య,కందగట్ల నరహరి, గుండేటి ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్, ఎస్సి సెల్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం

**● ప్రజా ఆరోగ్యం-ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత ● రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత, నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి 30-35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్సు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావు పేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.